సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 16, జూన్ 2024 పేజీలు - 8

# నల్గొండ డిఎస్పీకి రాష్ట్రస్థాయి అవార్డు



నల్గొండ జిల్లా బ్యూరో

వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌కి గవర్నర్ అవార్డు జిల్లాలో పోలీస్ డిపార్మెంట్ నుండి ఎక్కువ మంది బ్లడ్ డొనేషన్ కోసం మోటీవేషన్ చేసిన డిఎస్పీ కొలను శివరాం రెడ్డికి గవర్నర్ సెక్రటరీ వైస్ చైర్మన్ బుర్ర వెంకటేశ్వర్లు చేతిమీదుగా రాజ్ భవన్ సంస్కృతి హాల్‌లో అవార్డు అందుకున్నారు. నల్గొండ రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్ రాష్ట్ర స్థాయిలో అత్యధిక బ్లడ్ యూనిట్స్‌ను సేకరించినందుకు గాను జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి, జిల్లా యూత్ కోఆర్డినేటర్ మర్రి శ్రీనివాస్‌రెడ్డిలు అవార్డు అందుకున్నారు. అదేవిధంగా అత్యధిక యూనిట్స్ అందించిన కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ బ్లడ్ మోటివేటర్ గుమ్ముల మోహన్‌రెడ్డికి, ఆర్టీసీ డిపో క్లర్క్ ఎం. ప్రభాకర్ రావు, ఎన్జీ కాలేజీ ఎన్‌సిసి కోఆర్డినేటర్ సుధాకర్‌లు కూడా గవర్నర్ అవార్డు ప్రధానం చేశారు.

# సర్కారు బడులకు పూర్వ వైభవం

- రేవంత్ రెడ్డి సర్కారులో విద్యకు పెద్దపీట - పాఠశాలల బలోపేతానికి అన్ని రకాల వసతులు కల్పిస్తాం

- మీరు విద్యనందించండి - మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : సర్కారు బడులకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో విద్యను పెడచెవిన పెట్టిందని, సుమారు 6000 పాఠశాలలను మూసివేసిందని తెలిపారు. తెలంగాణలో ఉన్న ఎందరో మేధావులు, డాక్టర్లు, ఇంజనీర్లు, రాజకీయ నాయకులు ప్రభుత్వ పాఠశాలలలోనే విద్యనభ్యసించి గొప్ప పేరు ప్రఖ్యాతలు గడించారాని, వారిని ఆదర్శంగా తీసుకొని నేడు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 10 లక్షల రూపాయలతో మరుగుదొడ్ల నిర్మాణం, విద్యార్థులకు కంప్యూటర్లు అందజేస్తానని, బాలికలకు ప్రత్యేక వసతి గృహం, కంప్యూటర్ శిక్షణ ఇచ్చేందుకు శిక్షకులను ఏర్పాటు చేయాలని, పాఠశాలల బలోపేతానికి కావలసిన అన్ని రకాల సదుపాయాలను, వసతులను మేము కల్పిస్తామని మీరు విద్యార్థులకు కావలసిన నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు, విద్యాధికారులకు సూచించారు. అనంతరం తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కుమార్తె వనన్య సాయి జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు, అదనపు కలెక్టర్ ప్రియాంక, డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, డీఈఓ అశోక్ కుమార్, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి,జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి,ఎంపిటిసి 2 పన్నాల రమా మల్లారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఎంఈఓ రాములు నాయక్,అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నల్గొండ కలెక్టర్‌గా నారాయణరెడ్డి



నల్గొండ జిల్లా బ్యూరో

ఐఏఎస్ బదిలీల్లో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్‌గా నారాయణ రానున్నట్లు సమాచారం. ఈయన 2015 బ్యాచ్‌కి చెందిన వారు కాగా గతంలో నల్గొండ జాయింట్ కలెక్టర్‌గా కూడా పనిచేసిన అనుభవం కలదు. ఇక్కడ పనిచేసిన హరిచందన దాసరికి ఇంకా పోస్టింగ్ ఇవ్వనట్లు తెలిసింది.

# బక్రీద్ సందర్భంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు

చట్ట విరుద్ధంగా పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ చందనా దీప్తి



నల్గొండ జిల్లా బ్యూరో

బక్రీద్ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పట్టణ కేంద్రంలోని ఈద్గా సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా గోవులను, లేగదూడల అక్రమ రవాణాను చేయవద్దని, జంతు అక్రమ రవాణాను చెక్ పెట్టుటకు జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టు ఏర్పాటే చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. పశువులను అక్రమంగా రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఎవరైనా పశువులను అక్రమ రవణా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే సంబంధిత పోలీస్ అధికారులకు గాని, డయల్ 100కి గాని సమాచారం అందించాలని, అలా కాకుండా వారిపై భౌతికంగా దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామానికి చెందిన జంగిలి నర్సమ్మ కూతురు వివాహం చేసి పేదింటి ఆడబిడ్డలకు ప్రభుత్వం కల్పిస్తున్న కళ్యాణ లక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవతో ఇటీవల ప్రభుత్వం నుండి మంజూరు అయిన రూ. 1,00,116/- కళ్యాణ లక్ష్మి చెక్కును శనివారం ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన వ్యక్తీ గత క్యాంప్ కార్యాలయంలో అందజేసినారు. ఈ సందర్భంగా చెక్కును అందుకున్న కుటుంబ సభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు పాల్గొన్నారు.

# హత్యా కేసును చేధించిన కనగల్ పోలీసులు




ఆరుగురు నేరస్థులను, ఒక రిసీవర్ అరెస్ట్

జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గొండ జిల్లా బ్యూరో

కనగల్ మండలంలో కలకలం రేపిన హత్యకు సంబంధించిన ఆరుగురు నిందుతులు, ఒక రసీవర్‌ను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ యాదగిరిగుట్టకు చెందిన మృతుడు సముద్రాల క్రిష్ణను మే 16న అతని ఇంట్లో గొంతుపిసికి ఉక్కిరిబిక్కిరి చేయడంతోపాటు గుడ్డ సహాయంతో నోటిలో సైనెడ్ ఉంచి హత్య చేసి యాదగిరిగుట్ట నుండి శవాన్ని కనగల్ మండలంలో దర్వేశిపురం బ్రిడ్జికింద పడవేసారని తెలిపారు. మే 19 నాడు కనగల్ పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు అనుమానాస్పద మృతదేహంగా కేసు నమోదు చేసుకొని చండూర్ సిఐ కేసు చేపట్టారని తె లిపారు. ఏ-1 ముద్దాయి నాగబండి మధు, అతని బావ మరిది అయిన యాదగిరి గుట్టకు చెందిన మృతుడు కృష్ణ రైస్‌స్పిల్లింగ్ అనే యంత్రం గురించి చెప్పి బెంగుళూరులో తెలిసిన వ్యక్తులు ఉన్నారని చెప్పాడు. అయితే మృతుడు మధ్యవర్తిగా ఉండి దాదాపు కోటి యాభై లక్షల రూపాయలు బెంగుళూరుకు చెందిన గుర్తుతెలియని వ్యక్తులకు ఇప్పించగా ఆరు నెలల తరువాత రైస్ స్పిన్నింగ్

మిగతా 2లో

# ఎంపీపీ సహకారంతో హరితహర కార్యక్రమం



బీబీనగర్,మేజర్,న్యూస్ః స్టేట్ స్ట్రీట్ ఫౌండేషన్,మోటివేషన్ ఇండియా,సుధకర్ చారిటీల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మండలంలోని రాయరావుపేట గ్రామంలో గల ప్రభుత్వ గుట్టల ప్రాంతాంలో 5వేల సీడ్ బాల్స్,సీతాఫలం, నేరేడు, సపోట, ఎలుగ,మర్రి,రాగి వివిధ రకాల విత్తనాల మట్టి బాల్స్‌ను 120 మంది స్టేట్ స్ట్రీట్ వాలంటీర్స్ ద్వారా విసరడం జరిగింది.అదేవిధంగా దాయర నుండి నెమురగోముల బస్టాప్ వరకు దాదాపు 250 మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. స్వచ్ఛంగా మొక్కలు నాటే కార్యక్రమంలో ముందుకు వచ్చిన స్టేట్ స్ట్రీట్ ఫౌండేషన్, మోటివేషన్ ఇండియా ప్రతినిధులను ఎంపీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ప్రవీణ్,శేఖర్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నేను సైతం సేవా సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 20 వేల రూపాయల విలువ గల నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ చెందిన నేను సైతం సేవా సంస్థ సభ్యులు కామేష్, ఫని కుమారి, వీరి మిత్రులు. అదేవిధంగా జిహెచ్‌ఎం జడ్పిహెచ్‌ఎస్ చింతపల్లి ఆర్.లక్ష్మి, ఎంపీటీసీ నల్లవెల్లి సదానందం, ఎంపీబిపీఎస్ హెచ్ ఎం. కొండూరు. ఆంజనేయులు, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బ్రెయిన్‌స్ట్రోక్ బాధితుడిని పరమార్శించిన ఎమ్మెల్యే

నేరేడుగొమ్ము మేజర్ న్యూస్ః మండలంలోని కలకొండ తండా గ్రామానికి చెందిన రమావత్ వెంకట్ గత కొన్ని రోజుల క్రితం నుండి బ్రెయిన్‌స్ట్రోక్‌తో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓవైసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని శనివారం నాడు హైదరాబాద్‌లోని ఓవైసీ ఆసుపత్రికి చేరుకుని బాధితుని పరమార్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, పరమార్శించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తేజ ఫార్మసీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు



కోదాడ, మేజర్ న్యూస్ : తేజ ఫార్మసీ కళాశాలలో సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఫార్మసీ పూర్తిచేసుకున్న సందర్భంలో ఫార్మా, సాఫ్ట్‌వేర్ రంగాల్లో ఉన్నత ఉద్యోగ అవకాశాలు సొంతం చేసుకోవాలన ఇఆకాంక్షించారు. పందిరి నాగిరెడ్డి, ఎస్ ఎస్ రావులు కేక్ కట్ చేశారు. ప్రిన్సిపాల్ యాదగిరిరెడ్డి, అధ్యాపకులు సాహిత, వీర కుమారి, అంజుమ్, నిఖిత్, జి.నాగేశ్వరరావు, బి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# తండ్రి రుణం తీర్చుకోలేనిది



కోదాడ, మేజర్ న్యూస్ : తండ్రి రుణం తీర్చుకోలేదని సేకు సాయిరాం, సేకు నాగ సంయుక్తా రాణిలు అన్నారు. ఫాదర్స్ డే సందర్భంగా ఎం ఎస్ కళాశాలలో సీఈఓగా పని చేస్తున్న తమ తండ్రి ఎస్ ఎస్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు. తమ తండ్రి ప్రోత్సాహంతో సాయిరాం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా, సేకు నాగ సంయుక్తా రాణి ఓపెన్ విభాగంలో ఎండి (హోమియోపతి) ద్వితీయ సంవత్సరం చదువుతున్నట్లు వివరించారు. తమ తండ్రి ఎస్ ఎస్ రావు ప్రోత్సాహం, ఆదరణ వెలకట్టలేనిదన్నారు.

# హత్యా కేసును చేధించిన కనగల్ పోలీసులు

(మొదటిపేజీ తరువాయి)

యంత్రం ఇప్పిస్తానని చెప్పడంతో ఆ యంత్రాన్ని ఇవ్వకపోగా, డబ్బును తిరిగిఇవ్వ లేదన్నారు. మృతుడు కృష్ణకూడా ఈ విషయంపై స్పందించడం లేదని దీంతో నాగబండి మధు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్నాడని అతని బావమరిది మృతుడు కృష్ణను ఆర్థిక సహాయం చేయమన్నాడు. అతను నిరాకరించడంతో మధు తీవ్ర ఆగ్రహానికి లోనై అతని ఎలాగైన అంతమొందిచాలని పథకం పన్ని హత్య చేశారు. మృతుడు అవివాహితుడు, అతనికి అమ్మానాన్నలు లేకపోవడంతో ఆస్తి అంతా ఏమి చేసుకుంటాడని భావించి కృష్ణకు హత్యచేసి అతని దగ్గర ఉన్నటువంటి బంగారం, వెండి, నగదును దొంగిలించి అవసరాలు తీర్చుకోవాలనుకున్నారని తెలిపారు. మృతుని వద్ద సుమారు రెండు కోట్ల దాక లిక్విడ్ క్యాష్ ఉంటుందని తెలిసి అతన్ని చంపితే ఆరుగురం సమానంగా పంచుకుందామని ఒప్పందం కుదుర్చుకుని హత్యచేశారని తెలిపారు. హత్యలో రంగారెడ్డి జిల్లా మర్రిగూడం మండలంకు చెందిన ఏ-1 నాగబండి మధు, ఏ-2 ఏపి గుంటూరు జిల్లాకు చెందిన కమ్మ శ్రీనివాసరావు, ఏ-3గా కాకినాడకు చెందిన యల్ల కృష్ణచైతన్య, ఏ-4 కాకినాడకు చెందిన సలాది మణికంఠ, ఏ-5 గా అడాప హరికిరణ్, ఏ-6 గుంటూరు పట్టణానికి చెందిన మహ్మద్ ఉస్మాన్ గోల్డ్ రిసీవర్ ఏ-7 షేక్ భాషాలు కలిసి ఈ హత్యలో పాల్గొన్నట్లు ఎస్పీ తెలిపారు. నిందితుల ఎర్టిగా కారు, బ్రెజ్జా కారు, 50 తులాల వెండి, 5 మొబైల్ ఫోన్లు, మొత్తం 11 లక్షల 45 వేల రూపాయల విలువ గల స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో డిఎస్పీ కొలను శివరాం రెడ్డి, చండూర్ సిఐ వెంకటయ్య, కనగల్ ఎస్సై రామకృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు హత్యా కేసును చేధించగా ఎస్పీ వారిని అభినందించారు.

# కల్నల్ సంతోష్ బాబు త్యాగం చిరస్మరణీయం

### ఘనంగా వర్ధంతి వేడుకలు




కోదాడ, మేజర్ న్యూస్ : కల్నల్ సంతోష్ బాబు త్యాగం చిరస్మరణీయం అని పలువురు ప్రముఖులు కొనియాడారు. ఆయన వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్, వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సంతోష్ బాబు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐవిఓ స్టేట్ కో ఆర్డినేటర్, జిల్లా అధ్యక్షుడు గుండా మధుసూదన్ రావు, వాసవీ క్లబ్ రీజియన్ చైర్మన్ జగిని ప్రసాద్, ఎస్ రమేష్, వై ఉపేందర్, నాగ సైదులు, ఇమ్మడి అనంత చక్రవర్తి, వంగవీటి భరత్ చంద్ర, కె వెంకన్న, సైదులు, వెంకట లక్ష్మీనారాయణ, అజయ్ పాల్గొన్నారు.

# రాజపేటలోని పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి నారాయణ రెడ్డి



రాజాపేట మేజర్ న్యూస్ః రాజాపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంద ర్శన ఉన్న కారణంగా సభా వేదిక పరిశీలన, సన్నాహక సమావేశం నిర్వహించి ఎంఈఓ జంగిటి కృష్ణకి, ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్ రెడ్డిలకు సభా నిర్వహణకు సంబంధించి పలు సూచ నలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి జంగిటి కృష్ణ, సిఎంఓ పెసరు లింగారెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కిరణ్మయి, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, మండల విద్య వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆనాధాశ్రమములో అన్నదానం వితరణ

భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి ఆద్వర్యంలో కీర్తి శేషులు సోమ సత్యమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సహృదయ అనాధాశ్రమములో అన్నప్రసాధ వితరణను చేసారు.ఈ కార్యక్రమములో ఆమె మనుమడు సోమ సత్యకృష్ణ,క్లబ్ అధ్యక్షులు జీడిగల లక్ష్మయ్య,మాజీ అధ్యక్షులు తాటిపల్లి రవీందర్,సెక్రటరీ సుగ్గుల చంద్రశేఖర్ తదితరులు పాల్గోన్నారు.



# చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి



నూతనకల్, మేజర్‌న్యూస్ : చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో శనివారం జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బింగి లింగయ్య (45)గత కొద్ది రోజుల క్రితం తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు మోకు జారి కింద పడడంతో తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు.కుమారుడు బింగి మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జూకురు సైదులు తెలిపారు.

# 35 క్వింటాళ్ల అక్రమ పీడియస్ బియ్యం పట్టివేత



పాలకవీడు మేజర్ న్యూస్ః పాలకవీడు మండల పరిధిలోని జాన్‌పహాడ్ రైల్వే బ్రిడ్జి సమీపంలో స్థానిక పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా మఠంపల్లి నుండి దామరచర్ల వైపు వెళ్తున్న బొలెరో వాహనం అనుమానాస్పదంగా కనిపించడంతో తనఖీ చేయగా వాహనంలో అక్రమంగా 75 బస్తాలలో సుమారు 35 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించిన స్థానిక ఎస్సై లక్ష్మీ నర్సయ్య గుర్తించి కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. జాన్‌పహాడ్ ఆంధ్ర రాష్ట్రానికి బోర్డర్ కావడంతో అక్రమాలు జరిగే అవకాశం ఉందని ఆయన వివరించారు.

## అధునాతన పద్దతిలో భువనగిరి పట్టణంలో

# "యూరో కిడ్స్"ఏసీ క్యాంపస్







భువనగిరి, మేజర్ న్యూస్ ః భువనగిరి పట్టణంలో నూతన విద్య విధానాలతో తొలిసారిగా జిల్లా కేంద్రంలో "యూరో కిడ్స్"ఏసీ క్యాంపస్ ను మొట్టమొదటి సారిగా "విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ "అధినేత డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి సౌజన్యంలో ప్రారంబించ బడి నది. గత కొన్ని సంవత్సరాలుగా విజ్ఞాన్ స్కూల్‌లో విద్యావంతులైన ఉపాధ్యాయులచే విద్యను భోదించి, ఉత్తమ విద్యార్దులుగా తీర్చిదిద్దుతున్న ఏకైక పాఠశాల "విజ్ఞాన్ స్కూల్".విద్యార్థులను ఉన్నత స్థాయిలోకి తీసుకుపోతున్న విద్య సంస్థ.ఈ విద్య సంవత్సరం నుండి యూరో కిడ్స్ ఏసీ క్యాంపస్ తో చిన్నారుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయుటకు ,రానున్న రోజులలో ప్రపంచ స్థాయి విద్యను అందించుటకు ముందుకు సాగుతుంది.ప్రపంచ విద్యతో చిన్నారులు పోటి పడే విధంగా తగిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జలంధర్‌రెడ్డి తెల్పారు.నూతన భవనంలో అన్ని హంగులతో చూడముచ్చటగా తరగతి గదులను తీర్చి ద్దిదడం చిన్నారి తల్లిదండ్రులను ఆకట్టుకుటుంది.

# ఉప్పలమ్మ గుడిని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

## – రత్నపురం శ్రీశైలం



భువనగిరి మేజర్‌న్యూస్ఃఉప్పలమ్మ గుడిని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే ఆరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతు ఉప్పలమ్మ గుడి వద్ద ధర్నా కార్యక్రమమును నిర్వహించారు.అనంతరం పోలీష్ స్టేషన్‌లో ఫీర్యాదు చేసారు.ఈ సందర్భంగా పలువురు మాటలాడుతు ఈ దేవాలయం గత 70 సంవత్సరాలుగా ఇక్కడ కొలువై ఉన్నదని,అప్పటి కాలం గుడి పరిసర ప్రాంతాలలో వ్యవసాయం చేస్తు ఉండేవారని,అక్కడ పండిన ధాన్యంను అమ్మవారికి నైవేధ్యం పెట్టేవారని తెల్పారు.పెద్ద ఎత్తున్న పూజా కార్యక్రమములు జరుగుతు ఉండేవని తెల్పారు.అలాంటి పవిత్రమైన దేవాలయంను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడం సహించరాని విషయం అని,వెంటనే దుండగులను ఆరెస్టు చేసి,ఉప్పలమ్మ గుడిని పునఃనిర్మించాలని కోరారు.ఈ ధర్నా కార్యక్రమములో భిందు సంఘాలు,విశ్వహిందు పరిషత్,హిందూ వాహిని ,భారతీయ జనతా పార్టీ కి చెందిన నాయకులు పాల్గోన్నారు.

# లక్ష మంది సభ్యులతో వాసవీ క్లబ్ సేవా కార్యక్రమాలు

## వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్






నేరేడుచర్ల మేజర్ న్యూస్ః జాతీయంగా, అంతర్జాతీయంగా లక్ష మంది సభ్యులతో వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో నిరంతర సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచర్ల కమలాకర్ తెలిపారు. మానవసేవే లక్ష్యంగా సమాజంలో అట్టడుగు వర్గాల వారిని గుర్తించి ఆర్ధిక చేయూతనందించడమే లక్ష్యంగా వాసవి క్లబ్ శాఖోపశాఖలుగా విస్తరించి లక్షలాదిమంది సభ్యులతో వేల కోట్ల రూపాయలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అంతకుముందు వాసవి, వనితా నూతన అధ్యక్షులుగా గెల్లి లక్ష్మీ నరసింహారావు, గెల్లి లక్ష్మీ ప్రసన్న, ప్రధాన కార్యదర్శులు జూలూరు అశోక్, చెరుకు కవిత, కోశాధికారులు తాళ్లూరి శ్రీనివాస్, గరిణె జ్యోతిల తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో గెల్లా కృష్ణవేణి, గరిణె అరుణ, రాయపూడి భవాని, బిక్కుమల్ల కృష్ణ పాల్గొన్నారు.

# సిఈఓ ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయాలని ఎంపిడిఓకు వినతి పత్రం



మునగాల,మేజర్‌న్యూస్:మండ ల కేంద్రం లోని బీసి కాలనీ గల ప్రాధమిక పాఠశాల భవనం శిధిలవస్థకు చేరి ప్రమాదకరంగా మారిందని జడ్పీ సిఓ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు భవనం కూల్చి వేసి నూతన భవనం నిరించాలని స్థానిక సామాజిక కార్యకర్త గంధం సైదులు ప్రధానోపాధ్యాయులు శారద లు శనివారం ఎంపిడిఓ ధీన్ దయాళ్ కు వినతి పత్రం అందజేసారు.భవనం విషయమై జిల్లా కలెక్టర్ కు కూడా తెలిపామని ఆయన స్వయంగా వచ్చి పరిశీళిస్తానని చెప్పారని తెలిపారు.ఇప్పటికైన అధికారులు స్పందించి భవన నిర్మాణానికి పూను కోవాలని కోరారు.

# పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధ చట్టంపై అవగాహన




చివ్వెంల, మేజర్‌న్యూస్ ః మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం వారు శనివారం జిల్లా కేంద్రంలోని సిఎంఆర్ షాపింగ్ మాల్ పని ప్రదేశంలో లైంగిక వేధింపులు నిరోధ చట్టంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమలో మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ మాల్ నందు పనిచేస్తున్న మహిళలకు పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోద చట్టం యొక్క ప్రాముఖ్యత తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ షాపింగ్ మాల్ మేనేజర్ సతీష్ , మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రేవతి వినోద్ ఫైనాన్షియల్ లిటరసి తేజస్విని, షాపింగ్ మాల్ అసిస్టెంట్ మేనేజర్ కాశీ విశ్వనాథ్, డివిజన్ మేనేజర్ సంయుక్త సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల కోసం స్థల పరిశీలన

పాలకవీడు, మేజర్‌న్యూస్ ః పాలకవీడు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల కోసం అభివృద్ధి ప్రదాత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, భారీ నీటి పారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఆదేశానుసారం పాలకీడు మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం, మండల రెవిన్యూ కార్యాలయం, పోలీస్ స్టేషన్ నిర్మాణముల కొరకు స్థల పరిశీలన చేయడం జరిగింది. ప్రభుత్వ భనములు నిర్మాణముల మంజూరి కొరకు అంచనా ప్రతులను మంత్రికి పంపించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా గోపాల్, మాలోతు బుజ్జి మోతీలాల్ ఎంపిడిఓ జి. లక్ష్మీ, ఎస్సై లక్ష్మీ నర్సయ్య, ఎంపిఓ దయాకర్, మండల సర్వేయర్ ఖాజా మోహినుద్దీన్, పంచాయతీ రాజ్ ఎ.ఇ. ఎన్ ప్రదీప్, బైరెడ్డి జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి






శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యనందించాలని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వల్లాల మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని, ప్రతి పాఠశాలలో విద్యార్థులకు గుణాత్మక విద్యనందిచనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యావ్యవస్థ బలోపేతానికి 25 వేల కోట్లు కేటాయించిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 6వేల పాఠశాలలు మూసివేయడం జరిగిందని అన్నారు. దశల వారిగా 600 కోట్లతో అన్ని పాఠశాలలను మోడల్ స్కూల్స్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. రాష్ట్రంలో అభయహస్తంలో ఉన్న అన్ని పథకాలు అర్హులందరికి అందిస్తామని అలాగే 2 లక్షల రైతు రుణమాఫీ ఆగష్టు 15 నాటికి చేస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గాల వారిగ పేదలైన అర్హులకు అందిస్తామని తెలిపారు. ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులకు 2 లక్షలు 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఎన్సిసి స్పోర్ట్‌కి గాను 50 వేల రూపాయలు అందజేశారు. వంట చేసే వంట పరికరాల కొనుగోలు గాను 2 లక్షల 50 వేలు అందజేశారు. ఆసిఫ్‌నగర్ కాలువను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు ఈ సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జెడ్పిటిసి ఎర్ర రణిలా, వల్లాల ఎంపిటిసి మాధగోని కవిత రామలింగయ్య, వల్లాల మాజీ సర్పంచి ఇంతియాజ్, తహసిల్దార్ అన్వర్ హుస్సేన్, ఎంపిడిదో రేకల లక్ష్మయ్య, మండల విద్యాధికారి ఎం నాగయ్య, వల్లాల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాగిణి, ఏపిఎం, జానకి, తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి

## – ఆనగంటి వెంకటేష్



భువనగిరి మేజర్‌న్యూస్:నీట్ గ్రేస్ మార్కులను రద్దు చేయడం కాదు,లీకేజీ పేపర్‌పై విచారణ జరిపించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా కమీటి సమావేశంలో పాల్గొని మాటలాడుతు నీట్ పేపర్ లీకేజీ పై రేంద్ర ప్రభుత్వం స్పందించకుండ ,ఎవరైతే గ్రేస్ మార్కులు పొందారో ,వారి స్కోర్ కార్డులు రద్దు చేసి వారికి మళ్ళీ రీ–ఎగ్జామ్ నిర్వహించచడం అంటే నీట్ ర్యాంకులు తారుమారు అయ్యి గందరగోళం ఏర్పాడుతుందని తెల్పారు. పరీక్ష కంటే మ్దే 13 మందిని బీహర్ పాట్నాకు చెందిన పేపర్ లీకేజీ విషయంలో ఆరెస్టు చేయడం, హర్యానాలో కూడ ఒకే సీరియల్ నెంబర్ కల్గిన ఎనిమిది మంది విద్యార్దులకు టాప్ ర్యాంకులు రావడం, రాజస్దాన్, గుజరాత్ రాష్ట్రలలో కూడ ఇలాంటి లీకేజీలు ముందుగానే వచ్చాయని వాటిపై విచారణ జరపకుండ గ్రేస్ మార్కులు రద్దు చేసి రఅ–ఎగ్జామ్ పెట్టడడం అంటే నీటి అవకతవకలను పక్కన పెట్టి విమర్శించడం అవుతుందని తెల్పారు.రీ–ఎగ్జామ్‌ను నిర్వహించి, ఎన్.టి.ఎను రద్దు చేసి విద్యార్దులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. అదే విధంగా పెద్దపల్లిలో ఆరెళ్ల అమ్మాయిపై అత్యాచారం చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని, రాష్ట్రంలో ఇలాంటివి జరగకుండ కఠిన చట్టాలను తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమములో బుగ్గ నవీన్, గడ్డం వెంకటేశ్, పల్లె మధుకృష్ణ, సురేష్, మల్లేశ్, చెన్న రాజెష్ పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేఖ విధానాల పై ఉద్యమాలకు సిద్ధం కావాలి

## – వీరయ్య




భువనగిరి మేజర్‌న్యూస్:కేంద్రరాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలపై ఉద్యమాలకు సిద్దంగా ఉండాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరయ్య అన్నారు.ఈ సందర్బంగా భువనగిరి పట్టణంలోని వైఎస్ఆర్ ఫంక్షన్ హల్‌లో ఈనెల 15,16 తేదిలలో జరుగుతున్న రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినది కాని గతంలో కంటే తక్కుల సీట్లు వచ్చాయని, అందుకు కారణం బిజెపి ప్రభుత్వం అవలంబించిన విధానాలే కారణం అని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం 100 రోజులలోనే ఇచ్చిన హమీలను అమలు చేస్తామని చెప్పి నేటికి అమలు చేయలేదని అన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వం రైతులకు రైతు రుణమాఫీ అగస్టులో చేస్తామని చెప్పుతున్నారని,కాని రైతులకు ఇదే వర్షాకాలం మొదలు అవుతుందని,వెంటనే రూణమాఫీ చేసి మరల కొత్తగా పంట రుణాలను ఇవ్వాలని డిమాండ్ చేసారు.ఇచ్చిన హమీలను అమలు చేయకపోతే వెంటనే ఉద్యమాలకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్,రాష్ట్ర కమీటి సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టిపల్లి అనురాధ,జిల్లా కార్యవర్గ సభ్యులు మంగ నరసింహ,మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం,దాసరి పాండు తదితరులు పాల్గోన్నారు.

# ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పలువురు



దేవరకొండ మేజర్ న్యూస్: జనం కోసం పరితపించే ప్రజా నాయకుడు, ప్రజా సేవే తన పరమావధిగా భావించిన ప్రజల మనిషి, పరిపాలనా దక్షుడు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టివిక్రమార్క జన్మదినం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే బాలునాయక్ కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



**బీబీనగర్ :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా యాదవ్ సంఘం మండల అధ్యక్షుడు గండు బస్వయ్య యాదవ్ శనివారం హైదరాబాద్‌లోని భట్టి విక్రమార్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానం చేసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



**భువనగిరిటౌన్ :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లుకు యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రేస్ అధ్యక్షులు బర్రె నరేష్ పుష్పగుచ్చం ఇచ్చి జన్మదిన శూభాకాంక్షలు తెల్పారు.ఈ సందర్భంగా బర్రె నరేష్ మాటలాడుతు యాదాద్రి లక్ష్మినరసింహ స్వామి దీవెనలు నిండుగా ఉండాలని,నిండు నూరెళ్లు జీవించాలని, ప్రజా జీవితంలో మచ్చలేని నాయకుడు అని,పేదల అభివృద్దే నిరంతరం కృషి చేస్తారని తెల్పారు.





**కొండమల్లేపల్లి :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా శనివారం రోజున ప్రజాభవన్‌లో కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కుమారుడు కలిమేకొలను కార్తీక్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడవత్ మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిబ్‌కో ఎరువులపై అవగాహన

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : కాపుగల్లు గ్రామంలో పీఏసీఎస్ ఆవరణలో రైతులకు క్రిబ్‌కో ఎరువులపై అవగాహన కల్పించారు. సొసైటీ చైర్మన్ నంబూరి సూర్యం, సేల్స్ ఆఫీసర్ నవీన్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి మహేశ్, సంఘం డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.



# ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి



చండూర్, మేజర్‌న్యూస్ : ప్రైవేట్ కార్పోరేట్ స్కూళ్ళలో ఫీజుల నియంత్రణ చట్టంను రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలి అని బిజేవైయం రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారంగా 25% పేద విద్యార్థులకు రాయితీ కల్పించాలని అన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమ తుంది గత పాలకులు విద్య వ్యవస్థను భ్రష్టు పట్టించారు. ఇప్పటి పాలకులు కనీసం విద్యాశాఖ మంత్రిని కూడి నియమించకపోవడం సిగ్గు చేటు అన్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు కార్పోరేట్ ప్రైవేట్ స్కూళ్లలో ఫిజుల కట్టడిపై మాట ఎత్తకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో ఫీజులు పెంచుతారయి ఆందోళన చెందతున్నారు. రాష్ట్రంలో ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల వసూళ్లను అరికట్టే విధంగా కొత్త ఫీజులు నియంత్రణ చట్టాన్ని ఏర్పాట చేయాలని ప్రతి స్కూల్‌బయట విద్యాసంస్థలు విద్యార్థుల నుండి తీసుకుంటున్న ఫీజు పట్టికను నోటీస్ బోర్డులు డిస్ప్లే అందరికి కనబడే విధంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో పుస్తకాలు, యూనిఫాంలు అందు బాటులో ఉండేవిధంగా చూడాలన్నారు. లేని యెడల బిజేవైయం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న లాలునాయక్‌ను పరమార్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ మండలం సూర్య తండా గ్రామానికి చెందిన నేనావత్ లాలు నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని శ్రీకార హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని శనివారం హైదరాబాద్‌లోని శ్రీకార ఆసుపత్రికి చేరుకుని బాధితుని పరమార్శించి, అతని ఆరోగ్య విషయాలని వైద్య అధికారులను అడిగి తెలుసుకుని, మెరుగైన చికిత్స అందించాలని వైద్య అధికారులకు సూచించారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి భవిష్యత్తులో ప్రభుత్వం నుండి సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.

### నాగార్జున ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి

# తన్నీరు ఉమేష్ అగ్రికల్చర్ ఏఈగా ఎంపిక

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థి తన్నీరు ఉమేష్ శుక్రవారం విడుదల చేసిన అగ్రికల్చర్ ఫలితాల్లో ఏఈ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఏఈ ఉద్యోగాన్ని సాధించిన ఉమేష్‌కు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయులు గుర్రం యాదగిరిగౌడ్, రాజేశ్వరి, యశ్వంత్, మతిన్, వీరన్న, రాజేశ్వరి, మౌనిక, అనూష, హేమలత తదితరులు పాల్గొన్నారు.



# జెల్లా పరమేశ్వర్ సేవలు అభినందనీయం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సామాన్య పేదలకు కష్టాలలో అండగా నిలుస్తూ, మానవత్వం చాటుకుంటున్న జెల్లా పరమేష్ గౌడ్, ఆయన గత 10సంత్సరాలుగా సామాజిక సేవ చేస్తు ప్రజలో మమేకమై పలువురికి ఆదర్శంగా నిలుస్తూ నిరుపేద కుటుంబంలో చనిపోయిన వారికి తన వంతుగా 5000వేల రూపాయల ఆర్థికసహాయం చేస్తూ వస్తున్నాడు. శనివారం యాదగిరిగుట్టలో సుధగాని రాజు గౌడ్ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జెపి ఫౌండేషన్ ఛైర్మన్ జెల్లా పరమేష్ గౌడ్.ఆయన వెంట.శేఖర్,రెడ్డి మధు తదితరులు ఉన్నారు.

# పోలీస్ కళాబృందంచే నకిలీ విత్తనాలు, సైబర్ నేరాలపై అవగాహన



సిఐ డి.శ్రీనివాస్

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ ఆదేశాల మేరకు తుంగతుర్తి సిఐ డి.శ్రీనివాస్ మండల కేంద్రంలో పోలీసు కళాబృందం అధ్వర్యంలో నకిలీ విత్తనాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ డి.శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయానికి, రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు అని అన్నారు. సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం చేసు కోవాలని, యువత చెడు వ్యసనాలు బారిన పడకుండా, సైబర్ నేరాలకు గురి కావద్దని తెలిపినారు. తుంగతుర్తి ఎస్ఐ ఎం.ఏడుకొండలు మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా శాంతి భద్రతలకు ఆటంకం కలిగించకుండా పరిష్కారం చేసుకోవాలన్నారు. చట్టాలను రైతులు వ్యవసాయానికి కావలసిన విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. దళారులను నమ్మి మోసపో వద్దు అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే కేసులు తప్పవు అని హెచ్చరించారు. ఎలాంటి సమస్య వచ్చినా నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దు అని తెలిపినారు. మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఈ కార్యక్రమం నందు పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకన్న కానిస్టేబులు సతీశ్, లింగరాజు, హెూమ్ గార్డ్ కె.రవి, బుచ్చిరాములు, నాగరాజు కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి, క్రిష్ణ, చారి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

### విద్యా వ్యవ స్థ బలోపేతానికి 22 వేల కోట్ల బడ్జెట్ కేటాయింపు

### మెరుగైన విద్యాబోధన అందించాలి

### నియోజకవర్గంలో కొత్త రోడ్లు, పాత రోడ్లకు మరమ్మత్తులకు నిధులు మంజూరు

### రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి





చివ్వెంల, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యనందించాలని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అనా్రను. శనివారం నూతనకల్ జెడ్పిహైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని, ప్రతి పాఠశాలలో విద్యార్థులకు గుణాత్మక విద్యనందించను న్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యావ్యవస్థ బలోపేతానికి 22 వేల కోట్లు కేటాయించిందని స్పష్టం చేశారు. పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 6 వేల పాఠశాలలు మూసివేయడం జరిగిందని అన్నారు. దశల వారిగా 600 కోట్లతో అన్ని పాఠశాలలను మోడల్ స్కూల్స్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. రాష్ట్రంలో అభయహస్తంలో ఉన్న అన్ని పథకాలు అర్హులందరికి అందిస్తామని అలాగే 2 లక్షల రైతు రుణమాఫీ ఆగష్టు 15 నాటికి చేస్తామని స్పష్టం చేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో పాత రోడ్లకు 75 కోట్లతో మరమ్మత్తులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అలాగే రెండు సంవత్సరాల్లో కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. నూతనకల్ పాఠశాలకు 10 కంప్యూటర్లు అదేవిధంగా మరుగుదొడ్లు నిర్మాణానికి 10 లక్షలు అందించనున్నట్లు తెలిపారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ నియోజకవర్గ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అలాగే విద్యకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 536 అమ్మ ఆదర్శ పాఠశాలలో 336 గుర్తించిన పనులను పూర్తి చేయడం జరిగిందని అలాగే మిగిలిన పాఠశాలలో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాకం, పిడి మధుసుధన రాజు, డిఈఓ అశోక్, డిపిఓ సురేష్ కుమార్, ఆర్అండ్‌బి ఈఈ భాస్కర్ రావు, డిడబ్ల్యూఓ వెంకట రమణ, ఎంపీపీ కళావతి, జెడ్పిటిసి కె. దామోదర్ రెడ్డి, తహసిల్దార్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబాన్ని పరామార్శించిన బీసీ నేత జూకంటి ప్రవీణ్



రాజపేట మేజర్‌న్యూస్‌ఃసీనియర్ జర్నలిస్టు తిప్పారం కనకయ్య తల్లి తిప్పారం పార్వతమ్మ మరణించడంతో శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్‌తో పాటు జర్నలిస్టులు చీర మహిపాల్,మీస వెంకటేశం కలసి తిప్పారం కనకయ్య కుటుంబంను పరామార్శించి,మనోధైర్యంను కలగజేసారు. ఈ సందర్భంగా వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.అనంతరం మాటలాడుతు పేదరికంను లెక్క చేయకుండ సమాజహితం కోసం పాటుబడుతున్న తిప్పారం కనకయ్య కుటుంబానికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం,జర్నలిస్టు సంఘాలు అండగా ఉంటాయని తెల్పారు.

# బెస్టు ఆవలేబుల్ స్కూల్ పథకం నిధులను విడుదల చేయండి

## – శివలింగం



భువనగిరి మేజర్‌న్యూస్‌ఃబెస్ట్ ఆవలేబుల్ స్కూల్ పథకంనకు సంబందించిన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆడిషనల్ డైరెక్టర్‌కు వినతి పత్రంను అందజేసారు.ఈ సందర్భంగా మాటలాడుతు రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న బెస్ట్ ఆవలేబుల్ స్కూల్ పథకం నిధులను వెంటనే విడుదల చేయాలని,పాఠశాలలకు చెల్లించాల్సిన పెండింగ్ ఫీజులు ప్రభుత్వం విడుదల చేయకపోవడం వలన పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని,యూనిఫామ్స్ మరియు పాఠపుస్తకాలు ఇవ్వమని చెప్పుతున్న విషయంను ఆడిషనల్ డైరెక్టర్ దృష్టికి తీసుకు పోయినట్టు తెల్పారు.ఇది ఇలానే కోనసాగితే ఈ పథకం యెక్క ఉద్దేశ్యం నేరవేరదని అన్నారు.వీలైనంత త్వరగా నిధులను విడుదల చేయాలని కోరారు.

# దొంగలు పడిన ఆర్నెలకు బిజెపి నాయకుల వింత నిరసనలు

## – మంగ ప్రవీణ్

భువనగిరి మేజర్‌న్యూస్‌ఃదొంగలు పడిన ఆర్నెలలకు బిజెపి నాయకులు నిరసనలు తెల్పడం వారి వివేకంనకు గుర్తు అని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ అన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన జర్నలిస్టుల సమావేశంలో పాల్గోని మాటలాడుతు అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల తరలింపును స్ధానిక ఎమ్మెల్యే కుంభం



అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకుపోతే వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్‌తో మాటలాడినారని తెల్పారు.ఇది విషయం తెలియ బిజెపి పట్టణ శాఖ ఆద్వర్యంలో స్ధానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయం వద్ద నిరసన తెల్పడం వారి అవివేకంనకు నిదర్శనం అని అన్నారు.అసలు ప్రజాక్షేత్రంలో ఉన్న నాయకులు రోజు వారి వార్తలను చదివి,అ తరువాత కార్యచరణలోకి పోతే మంయిది అని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా ప్రదాన కార్యదర్శి సురపంగ చందు,అసేంబ్లీ అధ్యక్షులు బొల్లెపల్లి వినయ్,మండల అధ్యక్షులు భువనగిరి ఉపేందర్,పట్టణ అధ్యక్షులు ఎండి షరీప్,తదితరులు పాల్గోన్నారు.

## అర్బన్ కాలనీలోని 3 వార్డులకు సంబందించిన

# కాలువ పనులను త్వరగా చేపట్టండి

## – చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు



భువనగిరి మేజర్‌న్యూస్‌ఃభువనగిరి మున్సిపాల్ పరిదిలోని అర్బన్ కాలనీలోని పెద్ద మొరిని(మూడు వార్డులకు సంబందించి)స్దానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ఆదేశాలతో సుమారుగా రూ॥24 లక్షల నిధులతో త్వరగా పూర్తి చేయాలని మున్సిపాల్ చైర్మన్ పోతంశేట్టి వెంకటేశ్వర్లు సంబందిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.ఈ సమస్య గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నదని,దినిని స్దానిక వార్డు మాజీ కౌన్సిలర్ పోలిశేట్టి అనిల్ కుమార్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని పోగ,అట్టి సమస్యను త్వరగా పరిష్కరించాలని తెల్పడంతో రైల్వే అధికారి అయిన అజయ్‌తో మాటలాడి సమస్యను పరిష్కరించారు.ఈ కార్యక్రమములో రాజు, బాలు, గౌస్, అభినయ్, సందీప్,నర్సిరెడ్డి,మున్సిపాల్ ఏఇ కొండల్ రావు,కాంట్రాక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

# కిట్స్‌లో ఘనంగా వీడ్కోలు వేడుకలు





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు తృతీయ సంవత్సరం విద్యార్థినులు వీడ్కోలు సభ నిర్వహించారు. ప్రిన్సిపాల్ పి.గాంధీ, అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, డైరెక్టర్ సీహెచ్ నాగార్జున రావు, ఏఓ కృష్ణారావు, స్రవంతి, బాలాజీదేవి, అరుణ, ప్రత్యూష పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న బెల్లం పట్టివేత

పాలకవీడు మేజర్ న్యూస్ః మండలంలోని చివరి గ్రామం అయిన శూన్యపహాడ్ మూసీ బ్రిడ్జి వద్ద ఎస్సై సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా ప్రకాశం జిల్లా ఒంగోలు నుండి 210 కేజీల నిషేదిత సార తయారీకి ఉపయోగించే నల్లం బెల్లం తరలిస్తునేనట్లు గుర్తించామన్నారు. ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని ఎస్సై లక్ష్మీ నర్సయ్య తెలిపారు.

# వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

## అధ్యక్షుడు వంగవీటి నాగరాజు











కోదాడ, మేజర్‌న్యూస్ : వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బాయ్స్ హైస్కూల్‌లో గాంధీ విగ్రం ఆవిష్కరించారు. విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. వృద్ధులకు చేతి కర్రలు అందించారు. బేతవోలు వాసవీ మాత ఆలయంలో అమ్మవారికి నెక్లెస్ బహూకరించారు. కోదాడ పట్టణంలో పోలీసు లకు మాస్కులు, టవల్స్ అందించారు. ఆయా కార్యక్రమాల్లో అనంతుల ప్రభాకర్, గరిణె శ్రీనివాసరావు, వంగవీటి గురుమూర్తి, లక్ష్మీనర్సయ్య, ఇమ్మడి సతీష్, జగిని ప్రసాద్, పయిడిమర్రి సతీష్, వంగవీటి నాగరాజు, చిత్తలూరి భాస్కర్, వెంపటి ప్రసాద్, పబ్బా గీత, యాదా రాణి, ఓరుగంటి రమ, వంగవీటి పద్మ పాల్గొన్నారు.

సూర్య



### పంజాల శ్రీనివాస్ గౌడ్ జన్మదినం సందర్భంగా

# విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ



బీబీనగర్, మేజర్,న్యూస్ః యూత్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పలాంచి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్,పెన్స్,తదితర సామాగ్రి పంపిణీ చేశారు.అనంతరం ఘటకేసర్ మండలం రామ్‌పల్లిలోని ఈటర్నల్ జాయ్ అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాసుల సాయి గౌడ్,పంజాల సదానంద్ గౌడ్,పండాల లక్ష్మణ్ గౌడ్,పేరబోయిన బస్వరాజ్ యాదవ్,ప్రదీప్ గౌడ్,మల్లారెడ్డి,శ్రీనివాస్,పొట్ట శరత్, సోమ శివకుమార్,నరేష్,వేణు,మనోహర్,

# రావిచెట్టు సత్యంకి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః బిఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు రావిచెట్టు సత్యం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి సత్యంకి శుభాకాంక్షలు తెలిపారు.

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ధర్మ దర్శనానికి రెండు గంటలు ప్రత్యేక దర్శనానికి గంట సమయం పడుతోంది. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హోమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హోమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 40,74,267.

# కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి




### తుమ్మల వీరారెడ్డి


నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మిక శాఖను సమీక్షించి కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి కోరారు. శనివారం దొడ్డి కొమురయ్య భవన్లో సీఐటీయూ నల్గొండ జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాలంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్షలు చేయడానికి సమయం సరిపోలేదాని ప్రశ్నించారు. కార్మిక శాఖలో అనేక పోస్టులు ఖాళీగా ఉండి సంక్షేమ పథకాలు అమలు చేయలేకపోతున్నారని అన్నారు. అంగన్వాడి, ఆశ కార్యకర్తలకు కనీస వేతనం 18000 ఇస్తామని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి నేటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్ 2లక్షలు ప్రకటించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు, వివోఏలకు వేతనాలు పెంచాలని, భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాదాలలో మరణించిన వారికి ఆరు లక్షల నుంచి పది లక్షలకు, సాధారణ మరణం చెందిన వారికి లక్ష ముప్పై నుండి 5 లక్షలకు, ప్రసూతి, వివాహ కానుకలు 30 వేల నుండి లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఐటీయూ ఇప్పటివరకు పలుమార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. కాలయాపన చేయకుండా వెంటనే స్పందించాలని యెడల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డబ్బికార్ మల్లేష్, ఎండి సలీం, ప్రమీల, సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, మల్లు గౌతమ్ రెడ్డి, చింతపల్లి బయన్న, ఏర్పుల యాదయ్య, కానుగు లింగస్వామి, జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణచారి, మండల కన్వీనర్లు, జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి రామ్మూర్తి, జిట్టా నగేష్, అద్దంకి నరసింహ, గురువయ్య, భీమగాని గణేష్, భూలక్ష్మి, సులోచన, కేశవులు, కత్తుల యాదయ్య, కట్ట బక్కయ్య, నగేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కలియుగ హరిహర క్షేత్రంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

### గోవింద నామస్మరణలతో మారు మోగుతున్న కలియుగ హరి హర క్షేత్రం

### మూడు రోజులు అన్నదాన కార్యక్రమాలు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం సాగర్ హైవే పైన ఉన్న వింజమూరు గ్రామం వద్ద శ్రీ కలియుగ హరిహర క్షేత్రం ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు 15వ తేదీ శనివారం నుంచి 17వ తేదీ వరకు ప్రారంభమవుతున్నట్లు నిర్వాహకులు కావేటి శ్రీనివాస్ రావు, కుటుంబ సభ్యులు తెలిపారు. మొదటిరోజు శనివారము పెళ్లి కుమారుని సేవ, ఉదయం 8 నుంచి 11 గంటల వరకు పంచగవ్య ప్రాసన, ఆకల్మష హోమము, సాయంత్రం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ, రాత్రి 7 గంటల నుంచి తొమ్మిది గంటలకు అంకురార్పణము, ధ్వజారోహణము, రెండవ రోజు ఆదివారం నిత్య హోమము, నిత్యబలి, ఉదయం 11 గంటలకు శ్రీవారి బ్రహ్మోత్సవ కళ్యాణం, శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి, శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. సాయంత్రం ఐదు గంటల నుండి గరుడోత్సవము, నంది ఉత్సవము, నిత్య పూజ, నిత్య హోమము, నిత్యబలి ఉంటుందని తెలిపారు. మూడవరోజు సోమవారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు అవబృదోత్సవం, చక్రస్నానము, మహా పూర్ణాహుతి, సాయంత్రం ఏడు గంటలకు ధ్వజ అవరోహనము, ద్వా దశ ప్రదక్షిణము, ఏకాంతోత్సవము, అనంతరం ఆశీర్వచనం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.. ఈ మూడు రోజులు అన్నదానం కార్యక్రమం చేయవారు తేరేటిపల్లి విద్యావతి గురునాథం, వింజమూరు ఈ మూడు రోజులు స్వామివారికి పుష్ప మాలలు సమర్పించు వారు కల్వకొల్లు రమాదేవి డాక్టర్.మోహన్ రెడ్డి చింతపల్లి ఇట్టి కార్యక్రమాలు కార్యనిర్వహణ బ్రహ్మ శ్రీమన్ హనుమాన్ దీక్షితుల స్వామి వారు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీశ్రీశ్రీ. త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి దివ్య మంగళ శాసనములతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# నిత్యావసర సరుకులను అందజేసిన వేదిరే పూలమ్మ ఫౌండేషన్ సోదరులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన జీడిమెట్ల భవ్య తండ్రి సైదులు ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన గురుకులాల ఫలితాలలో చౌటుప్పల్ మండలం గురుకులంలో సీట్ సంపాదించినారు. విషయం తెలుసుకున్న వేదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ మేఘ రెడ్డి సోదరులు శ్రీనివాస్ రెడ్డి, విజేందర్ రెడ్డిలు శనివారం ఆ అమ్మాయికి చదువుకు అవసరమయ్యే వస్తువులను ఇప్పించి తన మానత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా భవ్య తల్లిదండ్రులు పేదింటి పిల్లలకు సహాయ సహకారాలు అందిస్తున్న వేదిరే బ్రదర్స్ గొప్పదనం ఎనలేనిదని కొనియాడారు. కొంపెల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపాలని కోరారు.